మార్పు కోసం ...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL


విలేకరులు కావలెను

హైదరాబాద్, అమరావతి కేంద్రాలుగా నడుపబడుతున్న

మరో ఉదయం

(అక్రిడేషన్ కలిగి ఉన్న) తెలుగు దినపత్రికకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు విలేకరులు కావలెను

మరిన్ని వివరాలకు సంపాదించండి

సెల్:9154842842


ప్రచురణ: అనంతపురం సంపుటి:13 సంచిక : 182 బుధవారం 21.12.2023 పేజీలు 4 వెల 2.00 సర్క్యులేటెడ్ బై . విజయవాడ. అనంతపురం. కర్నూలు. కడప. సత్యసాయి. అన్నమయ్య రాయచోటి. చిత్తూరు. తిరుపతి.



# కాళేశ్వరం పేరుతో 97,448 కోట్ల అప్పులు

- కాళేశ్వరం, మిషన్ భగీరథ పేరుతో అప్పులు
- తెచ్చిన అప్పులతో అడ్డగోలుగా ఖర్చులు
- ఆదాయవనరులు చూపి మోసగించారు
- ఆర్‌బిఐ, కాగ్ నివేదికలే సాక్ష్యం
- కెసిఆర్ కుటుంబం గుప్పిట్లో నీటిపారుదల శాఖ
- హరీష్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన సిఎం రేవంత్
- అబద్దాలు చెబితే ఊరుకునేది లేదని హెచ్చరిక

4 లో




హైదరాబాద్,డిసెంబర్20మరో ఉదయం,

కాళేశ్వరం ప్రాజెక్టును 80వేల కోట్లతో కట్టామనడం అబద్ధమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా కేసీఆర్ కుటుంబ సభ్యులు తప్ప ఇతరులెవరూ సాగునీటి పారుదల శాఖకు మంత్రులుగా పని చేయలేదన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ రుణమే 97,448 కోట్లు మంజూరైందన్నారు. ప్రభుత్వం పెట్టిన ఖర్చు, తెచ్చిన రుణాలు కలిపితే అసలు లెక్క తేలుందన్నారు. ప్రభుత్వం అడ్డగోలుగా అప్పులు తెచ్చింది కాకుండా...ప్రభుత్వాన్ని దబాయిస్తు న్నారని అన్నారు. దీనికి సంబంధించి కాగ్, ఆర్‌బిఐ నివేదికలు కూడా ఉన్నాయని అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ అవాస్తవాలతో హరీశ్ రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. సభను తప్పు దోవ పట్టించే విధంగా సభ్యులు ఎవరైనా మాట్లాడినా, సమాచారం ప్రవేశపెట్టిన ఎలాంటి చర్యలు తీసుకోవాలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు పరిశీలించాలని కోరారు. కాళేశ్వరం నీటితో వ్యాపారం చేస్తామని చెప్పి అప్పులు తెచ్చారని మండిపడ్డారు. కాళేశ్వరం నీటితోనే ఏటా 5వేల కోట్లు సంపాదిస్తామని చెప్పారని సభకు తెలిపారు. గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆర్థిక సంస్థలను తప్పుదోవ పట్టించి, అత్యధిక వడ్డీతో రుణాలు తీసుకొచ్చిందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని కాగ్ నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వం విధానాన్ని మార్చుకోవాలంటూ కాగ్ మొట్టికాయలు వేసిందన్నారు. మిషన్ భగీరథతో 5,700 కోట్లు సంపాదిస్తామని, బ్యాంకులకు తప్పుడు నివేదికలు ఇచ్చి రుణాలు తెచ్చారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం, మిషన్ భగీరథతో 10వేల కోట్లు వసూలు చేస్తామని నివేదికలు ఇచ్చారని తెలిపారు. అంతకుముందు మాజీ మంత్రి హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సొంత ఆదాయ వనరులతో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిపామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శ్వేత పత్రాన్ని విడుదల చేశారు. 42 పేజీల శ్వేత పత్రాన్ని సభ్యులకు అందించారు. ప్రభుత్వ శ్వేతపత్రంపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 పేజీల పుస్తకం ఇచ్చి వెంటనే మాట్లాడాలంటే ఎలా..? అని అభ్యంతరం వ్యక్తం చేశారు. నివేదికను చదివే సమయం కూడా తమకు ఇవ్వలేదని.. ముందు రోజే డాక్యుమెంట్ ఇచ్చి ఉంటే బాగుండేదన్నారు. ప్రభుత్వ సమాధానం సంతృప్తిగా లేకపోతే నిరసన చేపట్టే అవకాశం తమకు ఉందన్నారు. 15.6 శాతం వృద్ధి రేటుతో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపామన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం...తప్పుల తడకగా ఉందని, అంకెల గారడీ తప్ప ఏమీ లేదన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని అని ప్రచారం చేస్తే, పెట్టుబడులు వస్తాయా అని నిలదీశారు. శ్వేతపత్రం విడుదలలో గత ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టాలనే ఆలోచన కనిపిస్తోందన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే హరీష్‌రావు మధ్య మాటల యుద్ధం నడిచింది. కాళేశ్వరంపై వెంటనే సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని.. నిప్పులో కాల్చితేనే బంగారం విలువ తెలుస్తుందని ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. కొత్త సీఎంకు విషయం అర్థం కావడానికి కొంత సమయం పడుతుందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ కింద తీసుకున్న అప్పు కేవలం కాళేశ్వరం కోసమే ఖర్చు చేయలేదన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు కూడా ఖర్చు చేశామన్నారు. 'మీ విజ్ఞతను వినియోగించి సంపదను సమకూర్చుకోండి.. కానీ మా మీద నెపం నెట్టి తప్పించుకోకండి. రాష్ట్ర పరపతిని దిగజార్చకండి. రాష్ట్ర భవిష్యత్తును అంధకారం చేయకండని అంటూ హరీష్‌రావు హితవుపలికారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. 2014నుంచి 16వరకు హరీష్ రావు నీటిపారుదుల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత కేసీఆర్ చేశారు. నీటిపారుదల శాఖ మంత్రిగా తొమ్మిదిన్నర ఏళ్ళు వారి కుటుంబం తప్ప మరెవరు చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.80 వేల కోట్లు కాదు. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్‌కు రూ.97,449 కోట్లు. ఇవి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత ఖర్చు చేసింది. హరీష్ రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. 2014కు ముందు ప్రజలు మంచినీరు తాగలేదా? బీఆర్ఎస్ వచ్చాకనే మంచినీళ్లు తాగినట్లు చెబుతున్నారు. మిషన్ భగీరథ వల్ల ఐదు వేల కోట్ల ఆదాయం వస్తుందని మభ్యపెట్టి లోన్లు తెచ్చారు. అప్పులు చేసిన విషయాన్ని అంగీకరించకుండా దబాయిస్తున్నారు. అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల కూపంగా మార్చారని కాగ్ చెప్పిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

# చేనేత రంగంలో జరుగుతున్న కృషి గొప్పది




## చేనేత స్టాళ్లు, మగ్గాలు దర్శించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## తయారీ, విక్రయాలపై ఆయా సంఘాలలతో ముఖాముఖి

## చేనేత కార్మికులతో మాట్లాడిన రాష్ట్రపతి

## పోచంపల్లి పట్టు చీరలకు బ్రాండ్ కల్పించాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి

### చేనేత కళను వారసత్వంగా మరొకరికి అందించడం అభినందనీయం

### భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మరో ఉదయం,యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్ 20

యాదాద్రి భువనగిరి జిల్లా బుధవారం శీతకాలం విడిదిలో భాగంగా భూదాన్ పోచంపల్లి సందర్శనకు వచ్చిన భారత రాష్ట్రపతికి హెలిపాడ్ వద్ద రాష్ట్ర వ్యవసాయ, మార్కెట్టింగ్,చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖల మంత్రి అనసూయ సీతక్క,ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,కేంద్ర జవులి శాఖ కార్యదర్శి రచన షా,రాష్ట్ర చేనేత శాఖ కార్యదర్శి అలుగు వర్షిణ,జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే ఘన స్వాగతం పలికారు.తొలుత రాష్ట్రపతి పోచంపల్లి లోని శ్రీ రంజన్ సిల్క్ ఇండస్ట్రీ ప్రొడక్షన్ కంట్రోల్ యూనిట్స్ సందర్శించి పనితీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం తెలంగాణ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన పేవిలియన్ థీమ్ సందర్శించి నూలు నుండి వస్త్ర ఉత్పత్తి పరిణామక్రమాన్ని తెలియజేసే చేనేత స్టాళ్లను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆచార్య వినోబా భావే చిత్రపటానికి రాష్ట్రపతి పూలమాల వేసి అక్కడ ఏర్పాటు చేసిన వినోబా భావే ఫోటో ఎగ్జిబిషను తిలకించారు. మహిళలు చరఖాలతో నూలు వడకడాన్ని రాష్ట్రపతి పరిశీలించారు.అనంతరం సభా వేదికలో పాల్గొన్నారు.చేనేత రంగంలో కృషి చేస్తున్న అవార్డు గ్రహీతలు భోగ సరస్వతి, లోక శ్యామ్ కుమార్,కూరపాటి వెంకటేశం చేనేత రంగం పట్ల తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ప్రసంగిస్తూ. ఈరోజు మిమ్మలనందరిని ఇలా కలవడం,మీమధ్యలోకి ఇలా రావడం చాలా సంతోషంగా ఉందని,చేనేత రంగం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రోత్సాహకారంగా ఉందని, 35 లక్షల మంది ప్రతిరోజూ తమ జీవనోపాధిని పొందుతున్నారని అన్నారు.తెలంగాణలో నేసిన వస్త్రాలు ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచాయని, పోచంపల్లి,వరంగల్, గద్వాల, నారాయణపేట, సిద్దిపేట వస్త్రాలకు ఒక ప్రత్యేకత ఉన్నదని,వీటికి జి.ఐ.టాగ్ రావడం జరిగిందని అన్నారు. చేనేత రంగాన్ని భవిష్యత్ తరాలకు తీసుకు వెళుతున్న మీరు నేసే చీరలను చూసి ఆనందం కలిగిందని,ఇది భారతీయ సంస్కృతిలో ఒక భాగమని అన్నారు. %ఖచీబొూ% ప్రపంచ పర్యాటక రంగంలో 2021 సంవత్సరంలో పోచంపల్లి ప్రాంతాన్ని పర్యాటక గ్రామంగా ప్రకటించడం పట్ల మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానని, సంస్కృతి పరంపర పరిరక్షణను, సాంప్రదాయాలను ముందుకు తీసుకెళు తున్నారని, శాస్త్ర సాంకేతిక రంగంలో మీ కృషి ప్రశంసనీయమని,గురు శిష్య పరంపరను కొనసాగిస్తున్నారని,చేనేత రంగంలో కొత్త ఒరవడికి కృషి చేస్తున్న మీ అందరికీ అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. చేనేత రంగంలో ప్రభుత్వం చేస్తున్న కృషికి అండగా ఉండాలని అన్నారు.చేనేత రంగంలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నా ప్రాంతం నుండి కొంత మందిని ఇక్కడికి తీసుకువచ్చి చేనేత రంగం పని తీరును పరిశీలించడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం ఇచ్చే అని సౌకర్యాలు వాడుకొని మీరు ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఫ్యాషన్ డిజైన్ రంగంలో పోచంపల్లి చేనేత కార్మికులు చేస్తున్న కృషి అభినందనీయని,చేనేత కళను భావితరాలకు అందించడం కోసం మీరు చేస్తున్న ప్రయత్నం హర్షణీయని, పోచంపల్లి చేనేత కార్మికులు ఇచ్చిన సలహాలను పరిగణనలోకి తీసుకుంటాను.పోచంపల్లి అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

# ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి మల్లాఖార్జున ఖర్గే

ఢిల్లీ, డిసెంబర్ 20 (మరో ఉదయం):



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే పేరును పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ ప్రతిపాదించారు. మంగళవారం ఢిల్లీలో విపక్ష ఇండియా కూటమి సమావేశం జరిగింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి గెలిస్తే, ఖర్గే మొట్టమొదటి దళిత ప్రధాని అవుతారని కేజీవ్రాల్ వ్యాఖ్యానించారు. అయితే ఈ అంశంపై కూటమి ఎలాంటి నిర్ణ యం తీసుకోలేదని తెలిసింది. దీనిపై ఖర్గే మాట్లాడుతూ, 'అణగారిన వర్గాల కోసం పనిచేస్తున్నా. విపక్ష ఇండియా కూటమి గెలుపు సాధించటం ముఖ్యం. ప్రధాని ఎవరన్నది ఎంపీలు ప్రజాస్వామ్యబద్ధంగా నిర్ణయిస్తారు' అని అన్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలు వడిన తర్వాత విపక్ష ఇండియా కూటమి నేతలు సమావేశమవ్వటం ఇదే మొదటిసారి. సీట్ల సర్దుబా టుపై వీలైనంత త్వరగా ఖరారు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. 100 శాతం వీవీ ప్యాట్లను లెక్కించాలి. ఈవీఎంలపై ఇండియా కూటమి పక్షాలు అనుమానాలు లేవనెత్తాయి. 100 శాతం వీవీప్యాట్లను లెక్కించాలని డిమాండ్ చేశాయి. ఈ విషయంపై ఈసీకి మెమొరాండం ఇచ్చినప్పటికీ సమాధానం లేదని పేర్కొన్నాయి.

మార్పు కోసం ...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## దేశంలో ఆర్ధిక అరాచకం !

మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ఈ పదేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేసామా లేదా అన్నది సమీక్షించుకునే సమయం ఆసన్నమైంది. పార్లమెంటులో సభ్యులను మూకుమ్మడిగా సస్పెండ్ చేయడ మన్నది నిరంకుశ విధానాలకు పరాకాష్టగా చూడాలి. సమస్యలపై చర్చించాలన్న సంకల్పం లోపించింది. అవినీతి మరక అంటకుండా మోదీ దేశాన్ని పాలించారన్న ప్రశంసలు ఉన్నా..ఆదానీ, అంబానీలకు, ఇతర కార్పోరేట్లకు దోచిపెట్టారన్న విమర్శలు ఉన్నాయి. పార్లమెంటులో చర్చలేకుండా చేయాలన్న సంకల్పం సరికాదు. అంశం ఏదైనా, సందర్భం ఏదైనా చర్చకు అదికారపక్షం ఎప్పుడూ సిద్దంగా ఉండాలి. అప్పుడే దేశంలో ఏం జరుగుతుందో తెలుస్తుంది. కానీ దానిని పక్కన పెట్టి కేవలం విపక్షాలది రాజకీయం అంటూ 141 మంది ఎంపిలను సభనుంచి బయటకు పంపి ఏం సాధిస్తారో చెప్పాలి. వారంతా ప్రజలతో ఎన్నికైన ప్రతినిధులుగా గుర్తించకపోవడం దారుణం. ఇది పాలకపక్షం అహంకారానికి పరాకాష్టగానే చూడాలి. ఓ రకంగా కాంగ్రెస్ తరహా రాజకీయాలకు పెద్ద ఎత్తున తెరతీసారు. తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునేలా మోడీ రాజకీయాలు చేస్తున్నారు. అయితే పాలనలో మాత్రం అంతగా దూసుకుని పోవడం లేదు. ప్రధానంగా నోట్లరద్దు, జిఎస్టీతో ప్రజలకున్న ఆశలు అడియాశలయ్యాయి. ప్రధానంగా ధరల పెరగుదల విషయంలో పట్టింపు లేకుండా పోయాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా వాటికి ధరలు దక్కడం లేదు. గోదాముల్లో ధాన్యం మగ్గుతున్నా బయటకు రావడం లేదు. అలాగే దిగుమతులు కూడా తగ్గడం లేదు. కాంగ్రెస్ తరహా రాజకీయాలు చేస్తున్నారే తప్ప ఆదర్శ రాజకీయాలకు పెట్టింది పేరయిన బిజెపి ఇప్పుడా ముసుగు నుంచి బయటపడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠ మసకబారినా, ప్రధానంగా బిజెపికి రాజకీయాలకు చెరగని మచ్చని తెచ్చిపెట్టాయి. పాలన ఎలా ఉన్నా అవినీతి రహితంగా సాగుతుందన్న పేరు ప్రచారం చేసుకోవడం మినహా ఇతర విషయాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. అవినీతి లేకున్నా అక్రమ రాజకీయాలు సాగుతూనే ఉన్నాయి. అమిత్‌షా, మోడీ ద్వయం రాష్ట్రాల్లో చిచ్చు పెట్టి సఫలం అయ్యారు. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యంగా చేస్తున్న రాజకీయాలు ఒక్కోసారి వెగటుగా ఉంటాయనడానికి ఇటీవలి పరిణామాలు ఉదాహరణగా చెప్పుకోవాలి. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే క్రమంలో చేస్తున్న పనులన్నీ దేశహితం కోసమేనని సరిపెట్టుకోలేం. అలాగే గతంలో మీరు చేయలేదా అని ఎదురుదాడి చేయడం ఇటీవల అలవాటయ్యింది. మిగతా నాయకులకు, మిగతా పార్టీలకు, భారతీయ జనతా పార్టీకి చెందిన మోదీ,షాలకు కూడా పెద్దగా తేడా ఉండడం లేదని ప్రజలు గుర్తించారు. ఈ క్రమంలోనే తప్పటడుగులు వేస్తున్నారు. దేశమంతటా అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ పతాకం రెపరెపలాడా లన్నది ఈ ఇరువురి నాయకుల కోరికగా ఉంది. గతంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కూడా అనేక అడ్డదారులు తొక్కింది. రాష్ట్రాలలో అధికారం నిలబెట్టుకోవడం కోసం లేదా అధికారంలో ఉన్న ఇతర పార్టీల ప్రభుత్వాలను కూల్చడం కోసం కాంగ్రెస్ పార్టీ చేయని అరాచకం లేదు. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనపైకి ఇంటెలిజెన్స్ బ్యూరో వంటి సంస్థలను ప్రయోగించి నానా ఇబ్బందులు పెట్టారు. సీబీఐ ద్వారా విచారణలు జరిపించారు. ఇప్పుడు కాంగ్రెస్ అడుగుజాడలలో అదే నరేంద్ర మోదీ, అవే ఏజెన్సీలను కాంగ్రెస్ నాయకుల మీదకు ప్రయోగిస్తున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడంలో గానీ, ప్రభుత్వ ఏజెన్సీలను దుర్వినియోగం చేయడంలో గానీ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండేది. ఇప్పుడు అదే పంథాను బిజెపి అనుసరిస్తోంది. మొత్తంగా బిజెపి కాంగ్రెస్‌కన్నా భిన్నంగా ఉండలేకపోతోంది. ఇకపోతే ప్రధాన సమస్యలపై దృష్టి

సారించడం లేదు. రూపాయి విలువ పడిపోతున్నా పైకి లేపడం లేదు. ఆర్థిక వ్యవస్థ అధ్వాన్నంగా తయారయ్యింది. నిత్యావసరాల ధరలు, ఉల్లిగడ్డ ధరలు, బియ్యం ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండడం లేదు. ఈ క్రమంలో దేశంమే కాదు..రాష్ట్రాలు కూడా అప్పులు ఊబిలో కూరుకుపోతున్నాయి. రాష్ట్రాలను కంట్రోల్ చేయాల్సిన కేంద్రం కూడా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తూ దేశాన్ని అగాథంలోకి నెడుతుంది. రాష్ట్రాలను అజమాయిషీ చేయాల్సిన కేంద్రం చేతులెత్తేస్తోంది. కేంద్రం కూడా అదే దారిలో నడిస్తే మరి ప్రశ్నించే వారు ఎవ్వరన్నదే ఇప్పుడు ప్రశ్న. ఇలా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్నా దేశంలో సమస్యలు పరిష్కారం కావడం లేదు. ధరలు దిగి రావడం లేదు. జిఎస్టీ వాతలు తగ్గడం లేదు. గ్యాస్,పెట్రో ధరలు తగ్గలేదు.నిరుద్యోగం పెరుగుతూనే ఉంది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మేస్తున్నారు. అయినా ఈ డబ్బు ఎక్కడికి పోతుందన్నది తెలియాలి. దీనిపై సమగ్ర చర్చ చేయాలి. రాష్ట్రాలు చేస్తున్న అప్పులతో పాటు..కేంద్రం చేస్తున్న అప్పుల పైనా చర్చించాలి. ఇలా పాలకులు ప్రజలను మభ్యపెడుతూ పోతుంటే నష్టపోయేది ప్రజలే. అందువల్ల దీనిపై పార్లమెంట్ ప్రత్యేకంగా చర్చించాలి. కానీ ఎలాంటి చర్చలకు అక్కడ స్థానం లేకుండా పోయింది. అధికారం అప్పగించాం కదా అని ఇష్టారీతిన అప్పులు చేస్తే కట్టేది ఎవరు. జిఎస్టీ వసూళ్లు లక్షా40 వేల కోట్లకుచేరినా అప్పులు చేయాల్సిన అవసరం ఎందుకు వస్తోంది. కేంద్రంలో మోదీ సర్కారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశ అప్పులు పెరిగిపోతున్నాయి. నిజానికి ఇంతగా అప్పులు చేసి ఏం చేస్తున్నారన్న దానిపైనా వివరణ రావాల్సి ఉంది. ప్రజలు కూడా పాలకులను అప్పులపై నిలదీయాలి. అలాగే అప్పులపై అజమాయిషీ ఉండాల్సిందే. కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కేంద్ర, రాష్ట్రాలు అన్న తేడా లేకుండా అప్పులు పెరుగుతున్నాయి. మరోవైపు ఆర్థికంగా రాష్ట్రాలను బలహీనపరిచి వాటి అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారు. అందులో కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు ఇవ్వాల్సిన వాటా ను తగ్గిస్తున్నారు. సామాన్యుల పై అదనపు పన్నులు మోపుతూ ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తీస్తున్నారు. సెస్సుల రూపంలో సింహభాగం నిధులను కేంద్ర ఖజానాకు మళ్లించుకుపోతున్నారు. మోదీ సర్కార్ పెట్రోల్, డీజిల్‌పై సెస్సులను అడ్డగోలుగా పెంచి రాష్ట్రాలకు తీరని అన్యాయం చేసింది. ప్రజలు చెల్లిస్తున్న అన్ని పన్నులకు అదనంగా కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న ప్రత్యేక పన్నునే సెస్ అంటారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పెట్రోలియం, రహదారులు, మౌలిక సదుపాయాలు, ఎగుమతులు తదితర రంగాల్లో కేంద్రం ఇలా సెస్ వసూలు చేస్తున్నది. సెస్సును ఏ రంగంలో వసూలు చేస్తే ఆ మొత్తాన్ని ఆ రంగం అభివృద్ధికే వెచ్చించాలి. ఇతర రంగాలకు బదిలీ చేయరాదు. దీనికి భిన్నంగా మోదీ సర్కారు సెస్సుల రూపంలో వసూలు చేస్తున్న నిధులన్నీ పక్కదారి పట్టిస్తున్నది. ఈ నిధులన్నీ ఏమవుతున్నాయో తేలాల్సి ఉంది. అలాగే రాష్ట్రాలు కూడా ఉచిత పథకాల పేరుతో చేస్తున్న పందేరాలను కూడా నిలదీయా ల్సిందే. ఇలా ఎంతకాలం సాగిస్తారన్నది కూడా ముఖ్యమే.

## రాజ్యాధికారం సాధించడం ద్వారా అభివృద్ధి సాధ్యం

### బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి

**పిఠాపురం, డిసెంబర్ 19 (మరో ఉదయం) :**

రాజ్యాధికారం సాధించడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి అన్నారు. స్థానిక ఉప్పాడ సెంటర్ వద్ద మంగళవారం బహుజన సమాజ్ పార్టీ యొక్క ఆశయాలను ఆదర్శంగా వివరించడానికి సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రజలకు తమ పార్టీ యొక్క ఆదర్శాలను,ఆశయాలను తమ మాటల్లో క్లుప్తంగా వివరించారు. జిల్లా జనరల్ సెక్రటరీ ఖండవల్లి లోవరాజు మాట్లాడుతూ బహుజనులకు అధికారం రావడంతో మాత్రమే అభివృద్ధి సాధ్యపడుతుందని, నిరుద్యోగులు ఉద్యోగాలు అడుగుతుంటే వాళ్లకి పెన్షన్ ఇస్తారని కొన్ని పార్టీలు అంటున్నాయని, కొందరేమో రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగతను అసలు పట్టించుకోవడంలేదని, తమ పిల్లలకు కావాల్సింది ఉద్యోగాలని, వచ్చే ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులు ప్రతి నియోజకవర్గంలోని నిలబడతారని ప్రజల వారందరికీ ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువచ్చి తమను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు కండవల్లి రాజు, దడాల అజిత్, యేసు రత్నం, మణికుమార్, నూకరాజు, నాగ వెంకటశివ, రాజు తదితరులు పాల్గొన్నారు.



## భారీగా పడిపోయిన ఉల్లి ధర

### సగానికి పడిపోయిన ఉల్లి ధరలు

**న్యూఢిల్లీ,డిసెంబర్20(మరో ఉదయం):**

పెరుగుతున్న ఉల్లి ధరలను నియంత్రించేందుకు మోడీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు సఫలమయ్యాయి. ఉల్లి ఎగుమతులపై నిషేధం తర్వాత 2 వారాల లోపే ఉల్లి ధరలు సగానికి పడిపోయాయి. డిసెంబర్ 7న ఉల్లి ఎగుమతిపై మోడీ ప్రభుత్వం నిషేధం విధించింది. దీని తర్వాత హోల్‌సేల్ మార్కెట్‌లలో ఉల్లి ధరలు దాదాపు 50శాతం పడిపోయాయి. రానున్న వారాల్లో ధరలు స్థిరంగా ఉంటాయని లేదా స్వల్పంగా తగ్గుతాయని వ్యాపారులు తెలిపారు. లాసల్‌గావ్ %ూవీాజ% వద్ద ఉల్లి సగటు హోల్‌సేల్ ధర కిలోకు రూ. 20-21కి పెరిగింది. ఎగుమతి నిషేధం విధించబడటానికి ముందు ఇది కిలోకు రూ. 39-40గా ఉండేది. డిసెంబర్ 7 నుంచి ఉల్లి ధరలు తగ్గుతూ వస్తున్నాయి. దీంతో వినియోగదారులకు ఊరట లభించగా, రైతులు మాత్రం ఆందోళన చెందుతున్నారు. ఉల్లి ఎగుమతి నిషేధం తర్వాత లాసల్‌గావ్, నాసిక్ జిల్లాల్లోని 17 మార్కెట్ కమిటీలలో ఉల్లి ధర తగ్గడం ప్రారంభమైంది. ఉల్లి ధర క్వింటాల్‌కు రూ.3 వేల నుంచి రూ.1500కి తగ్గింది. అసలు ధర కూడా భరించలేని స్థాయిలో ఉల్లి ధరలు పడిపోతున్నాయి. అందుకే నాసిక్ జిల్లా రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధరలు పడిపోవడంతో రైతులు ఉల్లిని ఉచితంగా పంపిణీ చేస్తున్న వీడియోలు చాలా వైరల్ అయ్యాయి. ఒక నెల క్రితం కిలో ఉల్లి ధర రూ.35 కంటే ఎక్కువగా ఉంది. ఇప్పుడు హోల్‌సేల్ మార్కెట్‌లో కిలో రూ.20 కంటే తక్కువగా ఉంది. నాసిక్ జిల్లా రైతుల ప్రకారం.. ఉల్లి ధరలు బాగా పడిపోవడంతో రూ. 150 నుండి 200 కోట్ల వరకు నష్టం వాటిల్లింది. ఇదే సమయంలో వ్యాపారులు, మార్కెట్ కమిటీలు కూడా భారీగా నష్టపోయాయి. లాసల్‌గావ్ ఎపిఎంసి మార్కెట్‌లో వించూర్, నిఫాద్, యోలా ఇతర మార్కెట్‌లో రోజువారీ వినియోగం 40,000 క్వింటాళు కాగా, నాసిక్ జిల్లాలోని అన్ని మార్కెట్ కమిటీలలో మొత్తం 1.5 లక్షల క్వింటాళ్ల ఉల్లి నిల్వ ఉంది. ఒక్క లాసల్‌గావ్‌లోనే రైతులు ప్రతిరోజూ దాదాపు రూ.6 నుండి రూ.7 కోట్ల వరకు నష్టపోతున్నారు.

## మా దేశ ఆర్థిక స్థితికి భారత్ కారణం కాదు

### పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి నవాజ్ షరీఫ్

**న్యూఢిల్లీ,డిసెంబర్20(మరో ఉదయం):**

పాకిస్థాన్ దివాలా తీయడానికి కారణం భారత్, అమెరికా దేశాలు కారణం కాదని ఆ దేశ మాజీ ప్రధాన మంత్రి నవాజ్ షరీఫ్ స్పష్టం చేశారు. మన దరిద్రానికి మనమే కారణమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. మన కాళ్లను మనమే నరుక్కున్నామంటున్నామని పరోక్షంగా మిలట్రీపై తీవ్ర విమర్శలు విమర్శలు గుప్పించారు. 2018 ఎన్నికల్లో రిగ్గింగ్ జరిపి, వారికి (ఆర్మీ) నచ్చిన ప్రభుత్వాన్ని తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్దారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో దేశం ఆర్థికంగా దివాలా తీసింది.. దీంతో ప్రజలు కష్టాల పాలు అయ్యారని నవాజ్ షరీఫ్ ఆరోపించారు.ఇక, పాకిస్థాన్ ముస్లిం లీగ్- నవాజ్ (పీఎంఎల్-ఎన్) పార్టీ అధినేత నవాజ్ షరీఫ్ పాకిస్థాన్ దేశానికి మూడు సార్లు ప్రధాన మంత్రిగా తన సేవలను అందించారు. వచ్చే జనవరిలో జరగనున్న ఎన్నికల్లో గెలిచి మరో సారి ప్రధాని కావాలని ఆయన ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే వచ్చే ఎన్నికల్లో పీఎంఎల్- ఎన్ పార్టీ టికెట్ ఆశిస్తున్న వారితో ఆయన తాజాగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నవాజ్ షరీఫ్ మాట్లాడుతూ.. పాకిస్థాన్ ప్రస్తుత పరిస్థితికి, ప్రజల కష్టాలకు పక్క దేశాలు ఎలా కారణం అవుతాయని ఆయన ప్రశ్నించారు.అయితే, పాకిస్థాన్ లో న్యాయ వ్యవస్థ కూడా ఆర్మీకి వంత పాడుతుంది.. ఆర్మీ నిర్ణయాలకు జడ్జిలు తలూపుతారని మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ విమర్శలు గుప్పించారు. రాజ్యాంగ అతిక్రమణ జరుగుతున్నా కల్పించుకోరు.. పార్లమెంటును రద్దు చేస్తున్నామని ఆర్మీ ప్రకటన చేయగానే జడ్జిలు దానికి ఆమోద ముద్ర వేస్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తిరుమలలో మరోసారి చిరుత అలజడి

**తిరుపతి, డిసెంబర్ 20(మరో ఉదయం):**

తిరుమలలో భక్తుల్ని మరోసారి చిరుత భయపెట్టింది. అలిపిరి నడకమార్గంలో నరసింహ స్వామి ఆలయం సమీపంలో ఓ చిరుత పులి కనిపించింది. దీంతో అధికా రులు అప్రమత్తం అయ్యారు. నడకదారిలో గుంపులుగా భక్తులను పంపుతున్నారు. మరోవైపు చిరు తను ట్రేస్ చేసి పట్టుకునేందుకు ఫారెస్ట్ అధికారులు ప్రయత్నిస్తున్నారు.



## పిఠాపురం వైఎస్సార్సీపి టిక్కెట్ రేసులో అనుబాబు

### పెండెంకు టిక్కెట్ లేదని తేలడంతో గీతతో పాటు

### బుర్రా అనుబాబు టిక్కెట్ కోసం విశ్వ ప్రయత్నాలు

**పిఠాపురం, డిసెంబర్ 19 (మరో ఉదయం) :**

వైఎస్ఆర్సీపీ అధినాయకత్వం సొంత సర్వే ద్వారా పిఠాపురం సీటు సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబుకు ఇవ్వకుండా పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత కాకినాడ ఎంపి వంగా గీతా విశ్వనాథ్ కు టిక్కెట్ ఇస్తారనే ప్రకటనలతో... గతంలో పిఠాపురం టిక్కెట్ ఆశించి భంగపడిన ప్రస్తుత జిల్లా జడ్పీ వైస్ చైర్మన్, ఆదర్శ ఇంజనీరింగ్ కళాశాల అధినేత, పూర్వీకుల నుంచి రాజకీయ చరిత్ర నేపథ్యం వున్నటువంటి బుర్రా అనుబాబు టిక్కెట్ రేసులో ముందు వరుసలో వున్నట్లు పార్టీ నాయకులు చెబుతున్నారు. రైతుల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా, స్థానికంగా అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా బుర్రా వారి కుటుంబానికీ అపారమైన రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తిగా, విద్యావేత్తగా అన్ని అర్హతలు కలిగి ఉన్న బుర్రా అనుబాబుకు టిక్కెట్ ఇస్తే గెలుపు ఖాయమని నియోజక వర్గ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. వైఎస్ఆర్ పార్టీలో కీలక నేతగా వున్నటువంటి అనుబాబు టిక్కెట్ ఇస్తే గెలుపు సాధిస్తారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం పిఠాపురం సీటు వంగా గీతా విశ్వనాథ్ వర్సెస్ బుర్రా అనుబాబు ఇద్దరిలో తేలనుందని పార్టీ శ్రేణులు లెక్కలు వేస్తున్నారు. పిఠాపురం సీటు ఎవరిని వరిస్తుందో మరో రెండు రోజుల్లో తేలనుంది.



## యోగా పోటీలలో విజేతలకు ఘన స్వాగతం

**పిఠాపురం, డిసెంబర్ 19 (మరో ఉదయం) :**


జాతీయ యోగా కోచ్ సత్యప్రియ శిక్షణలో ఈ నెల 16వ తేదీ ఉత్తరప్రదేశ్ ఢిల్లీలోని ఘజియాబాద్ లో జరిగిన ప్రపంచ కప్ యోగా ఫైనల్ పోటీలలో పాయకరావుపేట హైస్కూల్ సోషల్ టీచర్ పి.విజయలక్ష్మి (గోల్డ్ మెడల్), పిఠాపురం పట్టణంకు చెందిన వనం వెంకట సత్య రామకృష్ణ (సిల్వర్ మెడల్), కాడా పవిత్ర (సిల్వర్ మెడల్), వనం సాయి స్నిగ్ధ (కాంస్య పతకం), సత్య శ్రావణి (కాంస్య పతకం), మీనాక్షి (కాంస్య పతకం) గెలుపొంది సోమవారం ఉదయం పిఠాపురం విచ్చేసిన విజేతలకు పట్టణ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. స్థానిక రైల్వే స్టేషన్ నుంచి ఉప్పాడ బస్టాండ్ వరకు విజేతలను ర్యాలీగా తీసుకువచ్చారు. తొలుత రైల్వే స్టేషన్లో విజేతలకు స్వాగతం పలికి, దుస్సాలువ కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా యోగా కోచ్ సత్యప్రియ మాట్లాడుతూ తమ సంస్థలో తర్ఫీదు పొంది పతకాలు సాధించినందుకు తనకి చాలా సంతోషంగా ఉందని, 2024 జనవరిలో ఇండోనేషియాలో జరిగే యోగా పోటీలకు పిఠాపురం తరపున ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్, జై గణేష్ ఆలయ ఛైర్మన్ ముమ్మిడి శ్రీను, జనసేన నాయకులు చెల్లుబోయిన సతీష్, పట్టణ ప్రముఖులు మాగాపు గొల్లబాబు, పిఠాపురం శ్రీ సత్యా యోగా అకాడమి డైరెక్టర్ వనం వీరబాబు, వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు బొజ్జా దొరబాబు, వైస్సార్సీపీ జిల్లా కోఆర్డినేటర్ మార్నిడి రంగబాబు, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బాలిపల్లి రాంబాబు, సూర్యరాయ విధ్యానంద గ్రంథాలయ కార్యదర్శి కొండేపూడి శంకరరావు మరియు జిల్లా విద్యా అధికారులు, ఉపాధ్యాయులు ప్రపంచ యోగా కప్ విజేతలకు మరియు కోచ్ కు అభినందనలు తెలిపారు.




## చలికి గజగజ వణుకుతున్న ఆంధ్రప్రదేశ్

**అమరావతి, డిసెంబర్ 20(మరో ఉదయం):**

రాష్ట్రవ్యాప్తంగా చలి పెరుగుతోంది. అన్ని జిల్లాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గాయి. దీంతో చలి తీవ్రత పెరిగి ప్రజలు గజగజ వణుకుతున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో ఉత్తరాంధ్రలో కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గుతాయి. ఈసారి ఉత్తరాంధ్రతో పాటు అన్ని జిల్లాల్లోనూ 2 డిగ్రీల మేర కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గాయి. అల్లూరి సీతారామరాజు, పార్వ తీపురం మన్యం జిల్లాల్లో పలుచోట్ల 9 నుంచి 14 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం కుంతలంలో 9.1 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. కనిష్ట ఉష్ణోగ్రతలు రోజురోజుకూ ఇంకా తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అరకు ఏజెన్సీలో ఈ నెలాఖరుకు ఉష్ణోగ్రతలు ఇంకా తగ్గుతాయ ని, జనవరి మొదటి, రెండు వారాల్లో 4 డిగ్రీల వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందంటు న్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు తగ్గుతా యని, దీనివల్ల చలి తీవ్రత ఇంకా పెరిగే పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఇక, రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు కూడా చాలా వరకు తగ్గాయి. సాధారణంగా ఈ సమయంలో 26 నుంచి 28 డిగ్రీల వరకు పగటి ఉష్ణోగ్రతలు ఉండాలి. ఇప్పుడు 2 నుంచి 4 డిగ్రీల వరకు తగ్గాయి. ఉపరితల ఆవర్తనాల వల్ల చలి ప్రభావం ఇంకా పెరుగుతోంది. లక్షద్వీప్, తమిళనాడుతోపాటు అరేబియా సముద్రంలో ఆవర్తనాల వల్ల దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తగ్గిపోయాయి. ఈ ఆవర్తనాల ప్రభావంతో కర్ణాటక, పుదుచ్చేరి, తమిళనాడు ప్రాంతాల్లో వర్షాలు పడతాయని, రాయలసీమలోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ వర్షాల వల్ల రా ష్ట్రంలో కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత తగ్గుతాయని పేర్కొంటున్నారు. కాగా, ఈ నెలాఖరులో బంగాళాఖాతంలో తమిళనాడులోని మహాబలిపురం వద్ద తుపాను ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. జనవరి 4వ తేదీన బంగాళాఖాతంలో మరో తుపానుకు అవకాశం ఉందని వెల్లడించింది. వీటి ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత మరింత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.



మార్పు కోసం... మరో ఉదయం

# నిరుద్యోగాన్ని పట్టించుకోని మోడీ సర్కార్

## తిరోగమన విధానాలతో పరిశ్రమల మూత

## కార్పోరేట్లకు దోచిపెట్టడంతో బ్యాంకులపై భారం

**న్యూఢిల్లీ,డిసెంబర్20(మరో ఉదయం):**

అధికారంలోకి వస్తే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మభ్య పెట్టిన మోడీ ఆ ఊసే ఎత్తడం లేదు. పదేళ్లు కావస్తోంది. మరోమారు తమదే అధికారం అని ఢంకా బజాయిస్తున్నారు. స్వయం ఉపాధి పేరుతో నిరుద్యోగులను మభ్యపెడుతున్నారు. గత పదేళ్లలో.. కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా కార్మిక వ్యతిరేక విధానాలతో వేలాది పరిశ్రమలు మూతపడడానికి కారణం అయ్యారు.బిజెపి ప్రభుత్వ అనాలోచిత, ఏకపక్ష విధానాలు రోజురోజుకు ప్రమాదకరంగా మారుతున్నాయి. పెరుగుతున్న అధిక భారాలు, పన్నులు, నిరుద్యోగం, నూతన విద్యావిధానం, ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, రాజ్యాంగ వ్యవస్థల్లో అనుచిత జోక్యం, రక్షణ రంగంలో ఉద్యోగాల కోతకు వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కారణంగా కనీసం 6 కోట్ల మందికి ఉపాధి పోయిందని అంచనా. అన్ని సంస్థలను ప్రైవేటుకు అప్పగించే పనిలో మాత్రం వేగం పెంచారు. రైల్వేరంగాన్ని కార్పోరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పుతున్నారు. విశాఖ ఉక్కును నష్టాల పేరుతో విదేశీ కంపెనీలకు అమ్మివేసే ప్రయత్నం చేస్తున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక, దిగుబడిలేక ఎంతో మంది రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కరోనా వైరస్ కష్టకాలంలో ఉపాధి లేక వేలాదిమంది ఆకలితో అలమటించారు. ఆసుపత్రులకు డబ్బులు కట్టలేక ఆస్తులు అమ్ముకున్నారు. ఎందరో ప్రాణాలు కోల్పోయారు. అలాంటి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఆనాటి పరిస్థితులను చూసి చలించిన ఎందరో వారిని దగ్గరికి తీసి, వారి ఆకలిని తీర్చి వారిని వారి గమ్యస్థలాలకు చేర్చే ప్రయత్నం చేశాయి. కానీ ప్రభుత్వం మాత్రం వారిని గాలికొదిలేసింది. మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలు కూడా బిజెపి విధానాలను వ్యతిరేకించకుండా అనుకూల రాజకీయాలు చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం దేశ విదేశీ కార్పొరేట్లకు వివిధ రకాల రాయితీలు, కానుకలు సమర్పిస్తూ వారిని మరింత సంపన్నవంతం చేయడం దారుణం. భారత రిజర్వు బ్యాంకు గణాంకాల ప్రకారం గడచిన ఐదేళ్లలో షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకులు రూ.10,09,510 కోట్ల రుణాలను మాఫీ చేశాయని కేంద్రమంత్రి తెలిపారు. అంటే సగటున ఏడాదికి రెండు లక్షల కోట్ల రూపాయల రుణాలు సంపన్నులకు రద్దయాయన్నది గుర్తించాలి. ఇందులో దాదాపు సగం సార్వత్రిక ఎన్నికల సమయంలో అంటే 2018-19, 2019-20 సంవత్సరాల్లోనే 4,70,435 కోట్లు రద్దు చేశారు. ఆ సమయంలోనే ఎన్నికల బాండ్లు భారీగా అమ్ముడు పోవడం గమనార్హం.కేవలం మాఫీ ప్రకటించడమే తప్ప రుణ వసూలు ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందని నమ్మబలికారు. ఐదేళ్లలో ఇటువంటి మాఫీ చేసిన రుణాల్లో రూ.1,32,036 కోట్లు వసూలు చేసినట్లు గొప్పగా చెప్పుకొచ్చారు. అంటే మాఫీచేసిన మొత్తంలో కేవలం పదోవంతు మాత్రమే బ్యాంకులకు వసూలయిందన్న మాట. కార్పొరేట్లు తీసుకున్న రూ.4.5 లక్షల కోట్ల బ్యాంకు రుణాల్లో కేవలం రూ. 1.61 లక్షల కోట్లు మాత్రమే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పేరుతో వసూలు చేశారు. అంటే బ్యాంకులు రూ.2.85 లక్షల కోట్లు కోల్పోయాయి. ఇలా బ్యాంకుల సొమ్ము కార్పొరేట్ల పాలు అవుతోంది. మోడీ ప్రభుత్వం వచ్చాక పరోక్ష పన్నులను, సెస్సులను పెంచి జనంపై భారాలు పెంచి, ప్రత్యక్ష పన్నుల్లో కార్పొరేట్లకు వివిధ రూపాల్లో రాయితీలు కల్పిస్తోంది. బడ్జెట్లో దాదాపు 8శాతం కార్పొరేట్ పన్ను రాయితీల ద్వారా వారికి లక్షల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చింది. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి వాటిని కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ప్రతి ఏటా డిజిన్వెస్ట్‌మెంట్ పేరుతో ప్రజల సొత్తు అప్పనంగా కుబేరులకు అప్పగిస్తు న్నారు. భారీ ప్రచారంతో తీసుకొచ్చిన మానిటైజేషన్ పైప్ లైన్ పథకం కూడా ఆ కార్పొరేట్లకే లబ్ధి చేకూర్చింది. ఇలా అన్ని విధాలుగా సంపన్నులకు ప్రజల సంపదను దోచిపెడుతున్న సర్కారు సామాన్య రైతులు, సాధారణ ప్రజలపట్ల మాత్రం కర్కశంగా వ్యవహరిస్తోంది. కరువు కాటకాల వలన, వరదలు, తుపాను వలన నష్టపోయి లేదా పంటకు న్యాయమైన ధర దక్కక తీవ్రంగా నష్టపోయిన కారణంగా బ్యాంకులో తీసుకున్న రుణం తిరిగి తీర్చలేని రైతుల నుండి మాత్రం ఎటువంటి మినహాయింపు లేకుండా వసూలు చేయాలని బ్యాంకులను సర్కారు ఆదేశిస్తుంది. మధ్యతరగతి ప్రజానీకం తమ గృహ రుణాలు లేదా వినిమయ రుణాలను తీసుకొని కోవిడ్ సమయంలో తిరిగి కిస్తీలు కట్టలేని పరిస్థితిలో వాటిని మాఫీ చేయాలని గగ్గోలు పెట్టినా బ్యాంకుల ఆర్థిక క్రమశిక్షణ దెబ్బతింటుందనీ, అలా చేయడం సాధ్యం కాదనీ మోడీ సర్కారు సుప్రీం కోర్టులో చెప్పింది. మరి ఈ పదేళ్లలోనే పది లక్షల కోట్ల రూపాయలకు పైగా కార్పొరేట్లకు మాఫీ చేస్తే ఆర్థిక క్రమశిక్షణ ఏమయినట్లో మోడీ సర్కారే

# జింబాబ్వే ఏనుగులపై 'ఎల్‌నినో' పిడుగు

**హరారే,డిసెంబర్ 20(మరో ఉదయం):**



జింబాబ్వేలో అతి పెద్దదైన హ్వాంగ్ జాతీయ పార్కులో ఏనుగుల మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తీవ్రమైన కరవు పరిస్థితుల కారణంగా గత కొన్ని వారాల వ్యవధిలో కనీసం వంద ఏనుగులు మృత్యువాతపడ్డాయి. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం గురించి వన్యప్రాణి సంరక్షణ అధికారులు, సంస్థలు చేస్తూ వస్తున్న హెచ్చరికలకు ఈ ఏనుగుల మృత కళేబరాలు భయంకరమైన సంకేతాలని చెప్పవచ్చు. హ్వాంగ్ జాతీయ పార్కు ఉన్న ఆఫ్రికా దక్షిణ ప్రాంతంలో ఓవైపు వర్షాభావం.. మరోవైపు పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మరిన్ని వన్యప్రాణులు అంతరించే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన చెందుతున్నారు. 2019లోనూ ఇలాగే తీవ్రమైన కరవుతో ఈ పార్కులో 200కు పైగా ఏనుగులు మృత్యువాత పడ్డాయి. ఆ పరిస్థితులు పునరావృతం అవుతాయేమోనని అధికారులు కలతపడుతున్నారు. ఏనుగులు, ఇతర వన్యప్రాణుల మనుగడను ఇది సంక్షోభంలోకి నెడుతున్నట్లు జంతు సంరక్షణ అంతర్జాతీయ నిధి పేర్కొంటోంది.

# హెచ్- 1బీ వీసాల పునరుద్ధరణ

**న్యూఢిల్లీ,డిసెంబర్20(మరో ఉదయం):**

అమెరికాలో పని చేస్తున్న విదేశీ టెక్ నిపుణులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఇకపై వారు హెచ్-1బీ వీసాల పునరుద్ధరణ కోసం స్వదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదు అని తేల్చి చెప్పింది. అమెరికాలోనే వాటిని రెన్యువల్ చేసుకోవచ్చు అని వెల్లడించింది. ఇందుకు వీలు కల్పించే పైలట్ ప్రోగ్రామ్‌కు అమెరికా అధ్యక్ష భవనం 'వైట్ హౌస్' ఆధ్వర్యంలోని ఉన్నత స్థాయి నియంత్రణ సంస్థ ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ రెగ్యులేటరీ ఎఫైర్స్ ( ఓఐఆర్ఏ ) ఈ నెల 15న గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఇక, మూడు నెలల పాటు అందుబాటులో ఉండే ఈ పైలట్ ప్రోగ్రామ్ కింద తొలుత 20 వేల మంది విదేశీయులకు హెచ్- 1బీ వీసాలను రెన్యువల్ చేయనున్నారు. దీంతో అమెరికాలో పని చేస్తున్న ఎంతో మంది భారత టెక్ నిపుణులకు లబ్ధి పొందనున్నారు. అమెరికాలో పని చేసే విదేశీ ఉద్యోగులకు హెచ్- 1బీ వీసా తప్పనిసరి చేసింది. ఇప్పటి వరకు ఈ వీసాలు పొందినవారు వాటిని పునరుద్ధరణ చేసుకునేందుకు స్వదేశాలకు వెళ్లాల్సి వచ్చేది.. కానీ, ఇప్పుడు పైలట్ ప్రోగ్రామ్ ద్వారా అమెరికాలోనే హెచ్ -1బీ వీసాల రెన్యువల్‌కు వీలు కల్పించడంతో విదేశీయులు తమ వీసాల పునరుద్ధరణ కోసం స్వదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయింది.

# ఆర్థిక విధానాలను సమీక్షించుకోవాలి

## ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు రావాలి

## కూడు,గూడు, గుడ్డ అందేలా చూడాలి

**న్యూఢిల్లీ,డిసెంబర్20(మరో ఉదయం):**

మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజల నడ్డి విరిచేలా చేస్తున్నాయి. అయినా కిందిస్థాయిలో ఏం జరుగుతందో తెలుసుకోలేక పోతున్నారు. ప్రజల జీవన స్థితిగతులను పట్టించుకోవడం లేదు. ప్రధాని మోడీ కేవలం తాను అనుసరించిన ఆర్థిక విధానాలను ప్రజలు ఆమోదించా రంటూ, చెప్పుకోవడం ఆత్మవంచన తప్ప మరోటి కాదు. కేవలం కాంగ్రెస్‌ను, విపక్షాలను తిట్టిపోస్తూ రాజకీయం చేయడమే పాలన కాదు. పాలనలో కొత్త ఒరవడి సృష్టించాలి. ప్రజలకు మేలు జరిగేల సంస్కరణలు ఉండాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలి. ఆహారధాన్యాల ధరలు తగ్గాలి. ఎక్కడ తప్పిదం జరిగిందో పరిశీలన చేయాలి. కేవలం కార్పోరేట్ శక్తులు బలపడుతున్న తీరు ప్రజలను కలచి వేస్తోంది. పేద,సామాన్య ప్రజలు ఎంతగా చితకి పోతున్నారో గమనించడం లేదు. జిఎస్టీ కారణంగా వస్తువుల ధరలు పెరిగితే ఎవరికి నష్టమో ఎందుకు ఆలోచన చేయడం లేదు. దేనిని వదలకుండా జిఎస్టీ పరిధిలోకి తీసుకుని వచ్చినంత మాత్రాన, ప్రభుత్వ ఆదాయం పెరిగినంత మాత్రాన ఆర్థిక సంస్కరణలు భేషుగ్గా ఉన్నాయంటే ఎవరిని వంచించడానికి అన్నది ఆలోచన చేయాలి. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా ఉన్నారే తప్ప ఫలితాలను విశ్లేషించుకుని తప్పులను సరిదిద్దు కుంటామని ప్రకటించడం లేదు. ప్రజలకు గుజరాత్ మోడల్ అంటూ ప్రచారం చేసి, ప్రధాని పదవిని చేపట్టిన మోడీపై ప్రజలకు విశ్వాసం ఉంటే పరిస్థితులు ఇంత అధ్వాన్నంగా ఎందుకు ఉంటాయి. ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గమనించి సర్దుకోకపోతే వాత తప్పదని ఈ ఫలితాలు ద్వారా ప్రజలు కొద్దిగా రుచి చూపారు. ఇటీవలి ఎన్నికల్లో ప్రధాని తన వ్యక్తిగత ప్రతిష్ఠను పణంగా పెట్టి ప్రచారం చేశారు. తాము అధికారంలో ఉన్న రాష్ట్రం చేజారిపోలేదనే సంతృప్తి మాత్రమే మిగిలింది తప్ప, ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తిని తొలగించలేకపోతున్నామని గమనించాలి. సంస్కరణలంటే ఇవే తప్ప మరోటి కాదని గుర్తుంచుకోవాలి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ధరలను, నేటి మార్కెట్ ధరలను ఎందుకు బేరీజు వేసుకోవడం లేదో ప్రధాని మోడీ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఇంతకాలం కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్నా, గట్టిగా పోటీ పడలేకపోయినా ప్రజల ఆలోచనలు కాంగ్రెస్ వైపు మళ్లేలా చేసింది ప్రధాని మోడీ అని గుర్తించాలి. ఇకముందు కాంగ్రెస్ పార్టీ నుంచి గట్టి సవాలు ఎదురవుతుందని భావించాలి. దానికి కాంగ్రెస్ గొప్పతనం కాకుండా మోడీ అనుసరిస్తున్న పిడివాద సంస్కరణల ఫలితమని గుర్తించాలి. హిమాచల్‌లో అధికారం కోల్పోయి బిజెపికి మాత్రం ముచ్చెమటలు పట్టించారు. కర్నాటకలోనూ గెలిచారు. తరవాత తెలంగానలో పాగా వేశారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తుందనడానికి ఈ

ఫలితాలే ప్రత్యక్ష నిదర్శనం. మూడు రాష్ట్రాల్లో తమ పార్టీకి విజయం సాధించే ప్రధాన బాధ్యతను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పార్టీ అధ్యక్షుడు అమిత్ షా తమ భుజాలపై వేసుకున్నా, ఆలోచన చేయాల్సిన సమయమిది. తాము ప్రవచిస్తున్న సంస్కరణలు ఎక్కడ దారితప్పాయో గమనించాలి. పివి నరసింహారావు లాగా సంస్కరణలు ప్రజలకు ఎందుకు మేలు చేయలేకపోతున్నాయో పరిశీలన చేయాలి. ఇప్పటికైనా నోట్లరద్దు,జిఎస్టీ విపరిణామాలను విశ్లేషించుకోవాలి. విమర్శలను హెచ్చరికగా తీసుకుని ముందుకు సాగితే తప్ప మనలేమని మిత్రద్వయం గుర్తించి ప్రజలకు మేలుచేసే

# పర్యావరణ హితం పట్టని పాలకులు

## పెరుగుతున్న పట్టణీకరణతో కాలుష్యం నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలం

**న్యూఢిల్లీ,డిసెంబర్20(మరో ఉదయం):**

పర్యావరణ పరిరక్షణ అన్నది కేవలం నినాదంగా మారింది. ఢిల్లీ విషయమే తసీఉకుంటే వాతావరణ కాలుష్యం అరికట్టే చర్యలు కానరావడం లేదు. కోర్టులు మొత్తుకుంటున్నా పట్టింపు లేదు. పంటవ్యార్థాలను కాల్చకుండా కూడా అరికట్టడం లేదు. మానవాళికి చెట్లు చేసే మేలేమిటో తెలుసుకోవడానికి ఎవరూ గూగుల్‌ను ఆశ్రయించనవసరం లేదు. పర్యావరణవేత్తలు చెబితే తప్ప తెలియని వారెవరూ లేరు. చెట్ల ఉపయోగాల గురించి బడి చదువుల దగ్గరనుంచి గురువులు నూరిపోయడమే ఇందుకు కారణం. దురదృష్టమేమంటే అధికార పీఠాలపై ఉన్న నేతలు, ఉన్నతాధికార వర్గంలో పనిచేస్తున్నవారు ఏ బళ్లో చదువుకుని ఆ స్థాయికి ఎదిగారోగానీ... దేశంలో 'అభివృద్ధి' పేరు చెప్పి వృక్ష సంహారం జరగని రోజంటూ దేశంలో ఉండటం లేదు. చెట్లను కాపాడటానికి పర్యావరణ ఉద్యమకారులు చేయని పోరాటమంటూ లేదు. ప్రాణవాయువును అందిస్తున్న వృక్షజాలాన్ని ధ్వంసం చేయాలా అని ప్రశ్నిస్తున్నారు. విభిన్న జాతుల పక్షుల్ని వీక్షించడానికి, తమ కెమెరాల్లో బంధించడానికి విహంగ ప్రేమికులు నిత్యం ప్రకృతి ఒడిలోకి వస్తారు. ప్రశాంతంగా స్వచ్ఛమైన వాయువు పీల్చి పునీతులు కావడానికి నగర వాసుల్లో అత్యధికులు ఎన్నుకునే పార్కులు, చెట్టు ఉన్నచోటే. ఇది లోపించడం వల్ల ఇటీవల ఢిల్లీ కాలుష్యం పీల్చలేనంతగా తయారయ్యింది. చెట్లనుంచి వీచే గాలిని ఆస్వాదిస్తూ వందలమంది సైక్లింగ్, జాగింగ్ చేస్తుంటారు. పాలకుల తీరు కారణంగా, నగాల వ్యాప్తి కారణంగా ముంబైతో సహా మన మహానగరాలు కాంక్రీట్ జంగిల్స్‌గా మారుతున్నాయి. ఉపాధి దొరుకు తుందని పల్లెలు వీడి వస్తున్న వారితో పట్టణీకరణ పెరుగుతోంది. ప్లాస్టిక్ విపరీతంగగా వాడకం పెరరిగి అనేకం కాలుష్య కారకాలుగా తయారయ్యాయి. ప్రపంచంలో అత్యంత కాలుష్యభరిత నగరాలు 20 ఉంటే అందులో 15 మన నగరాలే. తీవ్ర ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న ప్రపంచంలోని 15 నగరాల్లో మన వాటా 11. ఈ నగరాల వాతావరణంలో, ఇక్కడి తాగునీటిలో మృత్యువు దాగుందని నిపుణులు చాన్నాళ్లుగా చెబుతున్నారు. నగర పౌరుల ఊపిరితిత్తుల్లోకి కొంచెం కొంచెంగా చొరబడుతున్న కాలుష్యం వారిని రోగగ్రస్తులుగా మారుస్తోంది. కేన్సర్, గుండె జబ్బులు వగైరాలకు కారణమవుతోంది. అనేకుల్లో అకాల వృద్ధాప్యాన్ని కలిగిస్తోంది. వారిని పనిపాటలకు దూరం చేస్తోంది. ఇదంతా మన పాలకులకు ఆందోళన కలిగించాలి. దీన్ని సరిచేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడానికి పురిగొల్పాలి. కాలనీలో చెట్లు పెంచాలి. ఉన్న చెట్లను తొలగించకతప్పదను కుంటే ఆ చెట్లను మరొకచోట పాతడానికి ప్రయత్నించాలి. ప్రపంచ అధ్యయన

సంస్థలు చెబుతున్న వాస్తవాలను అమలు చేయాలి. ఇల్లు కట్టుకుందా మనో, ఉన్న ఇంటిని విస్తరించుకుందామనో ఎవరైనా తమ ఆవరణలో చెట్లు కొట్టాలంటే అందుకు అనుమతులు తీసుకోవడం అవసరం. కానీ తమకు అలాంటి నిబంధనలు వర్తించవన్నట్టు అధికార యంత్రాంగాలు ప్రవర్తిస్తున్నాయి. పాలకులే ఇలా చట్టాల్ని ధిక్కరించే స్థితికి దిగజారడం కారణంగా దేశంలో పర్యావరణం దెబ్బతింటోంది.

# స్టాక్ మార్కెట్ కొత్త రికార్డు

## సెన్సెక్స్ 72000 దిశగా, 21500 దాటిన నిఫ్టీ

**న్యూఢిల్లీ,డిసెంబర్20(మరో ఉదయం):**

సెన్సెక్స్ మరో కొత్త చరిత్ర సృష్టించింది. సెన్సెక్స్ 72000, నిఫ్టీ 21500 దాటాయి. బుధవారం సెన్సెక్స్ సరికొత్త ఆల్ టైమ్ గరిష్ట స్థాయి 71647 వద్ద ప్రారంభమైంది. నిఫ్టీ కూడా చరిత్ర సృష్టించింది. 21543 స్థాయిలో ప్రారంభమైంది. బుధవారం సెన్సెక్స్ 210 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 90 పాయింట్లు లాభపడింది. అంతకుముందు మంగళవారం, సెన్సెక్స్ ఆల్ టైమ్ 71623.7కి చేరుకుంది. డిసెంబర్ 8వ తేదీనే 21000 పాయింట్ల స్థాయిని దాటి ప్రస్తుతం 22000 వేల దిశగా పయనిస్తోంది. ప్రస్తుత సంవత్సరంలో నిఫ్టీలో 2900 పాయింట్ల భారీ జంప్ కనిపించింది. డిసెంబర్ 30, 2022న ఇది 18,105 స్థాయిలో ఉంది.మార్కెట్ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే సెన్సెక్స్ 71832 వద్ద సరికొత్త శిఖరాన్ని తాకింది. ఇది జరిగిన కొద్దిసేపటికే సెన్సెక్స్ మరో కొత్త గరిష్ట స్థాయి 71866కు చేరుకుంది. కాగా, నిఫ్టీ 21577 వద్దకు చేరుకుంది. బీఎస్ఈలో 2701 స్టాక్‌లు ట్రేడవుతున్నాయి. వీటిలో ఎరుపు రంగులో 527, ఆకుపచ్చ రంగులో 2096 మాత్రమే ఉన్నాయి. ఈ కాలంలో 113 స్టాక్‌లు అప్పర్ సర్క్యూట్‌లో, 43 లోయర్ సర్క్యూట్‌లో ఉన్నాయి. ఇది కాకుండా 187 స్టాక్‌లు 52 వారాల గరిష్ఠ స్థాయి వద్ద ట్రేడవుతుండగా 8 మాత్రమే కనిష్ట స్థాయికి చేరుకున్నాయి.నిఫ్టీ టాప్ గెయినర్స్‌లో టెక్ మహీంద్రా 1.92 శాతం పెరిగి రూ.1306కు చేరుకుంది. ఎల్‌టీఐ మైండ్ ట్రీ 1.48 శాతం పెరిగి రూ.6203.40 వద్ద ఉంది. టీసీఎస్, విప్రో, ఇన్ఫోసిస్‌లు కూడా ఒక శాతానికిపైగా పెరిగాయి. కాగా, నిఫ్టీ టాప్ లూజర్లలో మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ ఉన్నాయి. మరోవైపు అదానీ గ్రూప్ షేర్లు కూడా పెరుగుతున్నాయి. ప్రారంభ ట్రేడింగ్‌లో, అదానీ ఎనర్జీ సొల్యూషన్ 4.46 శాతం పెరిగి రూ.1124.20కి చేరుకుంది. అదానీ పవర్ దాదాపు 0.36 శాతం పెరిగి రూ.537.40 వద్ద ఉంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 2951.60కి చేరుకుంది. కాగా, ఈరోజు కూడా అదానీ టోటల్ గ్యాస్ 0.77 శాతం పెరిగి రూ.1034.20 వద్ద, అదానీ గ్రీన్ ఎనర్జీ రూ.1542.90 వద్ద ఉంది. అదానీ పోర్ట్ కూడా 0.60 శాతం పెరిగి రూ.1080.45 వద్ద ట్రేడవుతోంది.

# అద్వానీ, జోషిలకు అందిన అయోధ్య ఆహ్వానం

**అయోధ్య, డిసెంబర్ 20 (మరో ఉదయం):**

వచ్చే నెలలో జరగనున్న రామ మందిర ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా బీజేపీ కురువృద్ధులు ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషిలను విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ఆహ్వానించింది. అద్వానీ, జోషి ఇద్దరూ రామమందిర నిర్మాణం కోసం విశేష కృషి చేశారు. 'జనవరి 22, 2024న అయోధ్యలో జరిగే రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా రామమందిర ఉద్యమానికి ఆద్యులు లాల్ కృష్ణ అద్వానీ, డా. మురళీ మనోహర్ జోషిలను ఆహ్వానించారు. తాము అన్ని విధాలా కృషి చేస్తామని సీనియర్ నాయకులు ఇద్దరూ చెప్పారు.' అని విశ్వహిందూ పరిషత్ సభ్యుడు అలోక్ కుమార్ తెలిపారు. ఎల్‌కే అద్వానీ (96), మురళీ మనోహర్ జోషి (89) ఆరోగ్యం, వయస్సు దృష్ట్యా రామాలయ వేడుకకు హాజరయ్యే అవకాశం లేదని ఆలయ ట్రస్ట్ తెలిపిన విషయం తెలిసిందే. వారి వయస్సును పరిగణనలోకి తీసుకుని, వారిని రావద్దని మొదట అభ్యర్థించారు. ఇందుకు వారితో పాటు కుటుంబ సభ్యులు కూడా అంగీకరించారని రామాలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ చెప్పారు. కానీ తాజాగా ఈ పరిణామాలు జరిగాయి. జనవరి 22వ తేదీన రామ మందిర ఆలయ ప్రారంభోత్సవం జరగనుంది. ప్రధాని మోదీ ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఇప్పటికే ఆయనకు ఆహ్వానం అందజేశారు. జనవరి 15వ తేదీలోపు ఏర్పాట్లన్నీ పూర్తి చేస్తామని, ఆ మరుసటిరోజు ప్రాణ ప్రతిష్ట పూజ మొదలై.. జనవరి 22వ తేదీదాకా కొనసాగుతుందని చంపత్ రాయ్ తెలియజేశారు. దేశవ్యాప్తంగా హిందూ సంఘాల ప్రతినిధులు, ఆలయ పూజారులు, మఠాధిపతులు, రాజకీయ-సినీ ఇతర రంగాల ప్రముఖులకు సైతం అయోధ్య రామ మందరి ప్రారంభోత్సవానికి ఆహ్వానాలు వెళ్తున్నాయి.

ఇది ఇలావుంటే, గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన ఓ వజ్రాల వ్యాపారి అయోధ్య రాముడికి 5వేల అమెరికన్



వజ్రాలతో కంఠహారం తయారు చేయించారు. రామాయణంలోని ముఖ్య పాత్రలను కళాకారులు ఈ హారంపై తీర్చిదిద్దారు. అయోధ్య రామమందిర ప్రారంభం సందర్భంగా ఈ హారాన్ని రాముడికి కానుకగా ఇవ్వాలనుకుంటున్నట్లు వజ్రాల వ్యాపారి కౌశిక్ కకాడియా తెలిపారు. 5వేల అమెరికన్ వజ్రాలను, 2 కిలోల వెండిని ఉపయోగించి 40 మంది కళాకారులు 35 రోజులు శ్రమించి ఈ హారాన్ని తయారు చేశారు. నె÷-లకెస్‌పై అయోధ్య రామమందిర నమూనాతోపాటు రామాయణంలోని ముఖ్యపాత్రలను మలిచారు.

# బ్యాంకులపై ఆర్‌బీఐ కొరడా

## ఐదు సహకార బ్యాంకులపై లక్షల్లో జరిమానా

**న్యూఢిల్లీ,డిసెంబర్20(మరో ఉదయం):**

నిబంధనలను పాటించని సహకార బ్యాంకులపై ఆర్బీఐ చర్యలు తీసుకుంటూనే ఉంది. తాజాగా ఐదు సహకార బ్యాంకులపై సెంట్రల్ బ్యాంక్ మరోసారి లక్షల రూపాయల జరిమానా విధించింది. చర్యలు తీసుకున్న బ్యాంకుల్లో మన్మందిర్ కో-ఆపరేటివ్ బ్యాంక్, పూణేకు చెందిన సన్మిత్ర కో-ఆపరేటివ్ బ్యాంక్, గుజరాత్ మెహసానాకు చెందిన లఖ్వార్ నాగ్రిక్ కో-ఆపరేటివ్ బ్యాంక్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన కొంటాయ్ కో-ఆపరేటివ్ బ్యాంక్, ముంబైకి చెందిన సర్వోదయ కో-ఆపరేటివ్ బ్యాంక్ పేర్లు ఉన్నాయి. మన్మందిర్ కో ఆపరేటివ్ బ్యాంక్‌పై రిజర్వ్ బ్యాంక్ రూ.3 లక్షల జరిమానా విధించింది. %ఖ్‌జ% నిబంధనలను విస్మరించడం, ఖాతాదారుల డిపాజిట్ ఖాతాల గురించి తగిన సమాచారాన్ని నిర్వహించకపోవడం వల్ల బ్యాంక్‌పై ఈ చర్య తీసుకోబడింది. అన్ని బ్యాంకులు వైసిని నవీకరించడాన్ని రిజర్వ్ బ్యాంక్ తప్పనిసరి చేసింది. నిబంధనలను విస్మరించిన బ్యాంకులపై జరిమానా విధిస్తుంది. గుజరాత్‌లోని మెహసానాకు చెందిన లఖ్వార్ నాగ్రిక్ సహకారి బ్యాంకు రుణాలు, అడ్వాన్సుల గురించి సరైన సమాచారం అందించనందుకు రూ.2 లక్షల జరిమానా విధించింది.కేవైసి నిబంధనలను విస్మరించినందుకు కాంటాయ్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌కు రూ. 1 లక్ష జరిమానా కూడా విధించబడింది. మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయనందుకు, అలాగే బ్యాంకు డిపాజిట్ ఖాతాకు సంబంధించిన సరైన సమాచారం అందించనందుకు సర్వోదయ సహకారి బ్యాంకు ఖాతాదారుల నుంచి యథేచ్ఛగా జరిమానా వసూలు చేసినందుకు రూ.లక్ష జరిమానా విధించారు. డిపాజిట్ ఖాతాలకు సంబంధించిన సమాచారాన్ని దాచినందుకు పూణేలోని సన్మిత్ర కో-ఆపరేటివ్ బ్యాంక్‌కు రూ.1 లక్ష జరిమానా విధించబడింది. వివిధ బ్యాంకులపై తీసుకున్న చర్యల గురించి సమాచారం ఇస్తున్నప్పుడు.. బ్యాంకుల పనితీరులో జోక్యం చేసుకోవడం తమ లక్ష్యం కాదని భారతీయ రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. నిబంధనలను విస్మరించడం వల్లే ఈ చర్య తీసుకున్నారు. దీనితో పాటు ఇది కస్టమర్లను ప్రభావితం చేయదని, ఈ బ్యాంకులన్నీ సాధారణంగా పని చేస్తాయని తెలిపింది.


మార్పు కోసం ... మరో ఉదయం




## బాలయ్య సినిమాలో మీనాక్షి చౌదరి కీ రోల్ పాత్ర

మిగిలిన సీనియర్ హీరోలతో పోలిస్తే.. బాలయ్య లకు హీరోయిన్ల సమస్య తక్కువగానే ఉంటుంది. ఎందుకంటే ఈయనకు ఆ విషయంలో పెద్దగా పట్టింపు లేదు. కొత్త వాళ్లతోనూ నటించడానికి ఓకే అంటారు. కానీ చాన్నాళ్ల తర్వాత బాలయ్యకు కూడా ఈ సమస్య వచ్చిందిప్పుడు. మరి బాబీ లో హీరోయిన్ ఎవరు..? స్టార్ వైపు వెళ్తున్నారా లేదంటే అప్‌కమింగ్ బ్యూటీకి ఓటేస్తున్నారా..? కొన్నేళ్లుగా అప్‌కమింగ్ హీరోయిన్లతోనే నటిస్తున్నారు బాలయ్య. చాలాకాలం తర్వాత భగవంత్ కేసరిలో కాజల్ లాంటి స్టార్ హీరోయిన్‌తో జోడీ కట్టారు. అయితే అగ్ర దర్శకులతో పని చేస్తున్నపుడు.. హీరోయిన్ల రేంజ్ కూడా అలాగే ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందుకే బాబీ కోసం ముద్దుగుమ్మల వేట మొదలైంది. పైగా ఇందులో నలుగురు హీరోయిన్లు ఉంటారని తెలుస్తుంది. బాబీ మాఫియా నేపథ్యంలో నడుస్తుందని తెలుస్తుంది. ఇందులోనూ రెండు షేడ్స్ ఉన్న పాత్రల్లో నటిస్తున్నారు బాలయ్య. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ కోసం ఓ సీనియర్ హీరోయిన్ కావాలి. దానికోసం త్రిష, ప్రియమణిలలో ఒకర్ని ఫైనల్ చేసే ఆలోచనలో ఉన్నారు మేకర్స్. త్రిష భారీ రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తుండటంతో.. ప్రియమణికి ఓటేసేలా కనిపిస్తున్నారు దర్శక నిర్మాతలు. చిరంజీవి కు కూడా భారీగానే తీసుకుంటున్నారు త్రిష. వీళ్లు కాకుండా బాలయ్య లో మరో ముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నారు. అందులో ఊర్వశి రౌతెలా ఇప్పటికే కన్ఫర్మ్ అయ్యారు. కేవలం స్పెషల్ సాంగ్ కాకుండా కీలక పాత్రలోనూ నటిస్తున్నారీమె. ఇక యంగ్ బ్యూటీ మీనాక్షి చౌదరి సైతం ఓ కీ రోల్ చేస్తున్నట్లు తెలుస్తుంది. మొత్తానికి బాలయ్య లో హీరోయిన్ కన్ఫ్యూజన్ చాలానే ఉందిప్పుడు. ..





## గుంటూరు కారం 'డెవిల్' కొత్త పాట విడుదల

మహేష్ కథానాయకుడిగా నటిస్తున్న గుంటూరు కారం. నందమూరి కల్యాణ్‌రామ్ హీరోగా నటిస్తున్న డెవిల్. కూ యాక్షన్ డోస్ పెంచుతున్నారు నటి దీపిక పదుకోన్. ణ్‌వీర్‌సింగ్‌కి అరుదైన గౌరవం దక్కింది. ప్రభాస్ సలార్ సెట్లో అడుగుపెట్టగానే అందరిలోనూ ఓ ఎనర్జీ వస్తుందని అన్నారు నటి శ్రుతిహాసన్. మహేష్ కథానాయకుడిగా నటిస్తున్న గుంటూరు కారం. ఈ లోని ఆఖరి పాటను ఈ నెల 21 నుంచి చిత్రీకరించనున్నారు. గుంటూరు కారంలో నాలుగు పాటలతో పాటు ఓ బిట్ సాంగ్ ఉంటుందని అన్నారు మేకర్స్. మాస్ యాక్షన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది గుంటూరు కారం. నందమూరి కల్యాణ్‌రామ్ హీరోగా నటిస్తున్న డెవిల్. అభిషేక్ నామా స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. ఈ నెల 29న విడుదల కానుంది ఈ . దూరమే తీరమై.. నింగి తాకే నేలని అనే గీతాన్ని లేటెస్ట్ గా విడుదల చేశారు మేకర్స్. బ్రిటిష్ హయాంలో మద్రాస్ ప్రెసిడెన్సీలో జరిగిన కథతో తెరకెక్కుతోంది డెవిల్ కూ యాక్షన్ డోస్ పెంచుతున్నారు నటి దీపిక పదుకోన్. త్వరలోనే ఓ యాక్షన్ థ్రిల్లర్ వెబ్‌సిరీస్‌లో చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వచ్చే ఏడాది షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం ఫైటర్ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు దీపిక పదుకోన్ రణ్‌వీర్‌సింగ్‌కి అరుదైన గౌరవం దక్కింది. లండన్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖులకు విగ్రహాలుండే చోట, తనకు రెండు విగ్రహాలు ఉండటం ఆనందంగా ఉందని అన్నారు రణ్‌వీర్‌సింగ్. ప్రభాస్ సలార్ సెట్లో అడుగుపెట్టగానే అందరిలోనూ ఓ ఎనర్జీ వస్తుందని అన్నారు నటి శ్రుతిహాసన్. ప్రభాస్‌కీ, ప్రశాంత్ నీల్‌కీ మధ్య ఉన్న కామన్ పాయింట్ అదేనని చెప్పారు. ప్రభాస్‌తో తాను ఎక్కువగా మ్యూజిక్, జనరల్ నాలెడ్జ్ గురించి మాట్లాడేదాన్నని అన్నారు. ప్రభాస్ చాలా ఓపిగ్గా వింటూ, స్మైల్ ఇచ్చేవారని చెప్పారు శ్రుతిహాసన్.



## రష్మిక డీప్ ఫేక్ వీడియో కేసులో నలుగురు అరెస్ట్

ఇటీవల సినీ తారల డీప్ ఫేక్ వీడియోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్న సంగతి తెలిసిందే.. అవి సోషల్ మీడియాలో ఎంత దుమారం రేపాయో తెలిసిందే.. నిందితులు మొదట నేషనల్ క్రష్ రష్మిక మందన్నాను టార్గెట్ చేశారు. మొన్నటి వరకు ఆమెకు సంబంధించిన బ్లాక్ డ్రెస్? డీప్ ఫేక్ వీడియో నెట్టింట వీడియో చక్కర్లు కొట్టింది.. ఆ తర్వాత పలు ప్రముఖ హీరోయిన్ల వీడియోలను కూడా రిలీజ్ చేశారు.. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది.. నిందితులను వెంటనే పట్టుకోవాలని అధికారులను ఆదేశించింది.. ఏఐ సాయంతో రష్మిక మందన్న ముఖాన్ని మార్ఫింగ్ చేసి వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ వీడియోపై రష్మికతో పాటు సినీ పరిశ్రమలోని ప్రముఖులు, పొలిటికల్ లీడర్స్ సీరియస్ అయ్యారు. రష్మిక తర్వాత అలియా భట్, కత్రీనా కైఫ్, ప్రియాంక చోప్రా స్టార్ హీరోయిన్ల డీప్ ఫేక్ వీడియోస్ సైతం వైరలయ్యాయి. అయితే ఈ వీడియోస్ అన్ని ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ సాయంతో చేసినట్లు గుర్తించారు. టెక్నాలజీ సాయంతో డీప్ ఫేక్ వీడియోస్ చేయడంపై అమితాబ్ బచ్చన్ సైతం అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి వీడియోస్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అభిమానులు, ప్రముఖులు డిమాండ్ చేశారు.. రష్మిక డీప్ ఫేక్ వీడియో ఘటనను సీరియస్?గా తీసుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలోనే తాజాగా రష్మిక డీప్ ఫేక్ వీడియో కేసులో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు ఢిల్లీ పోలీసులు. ఆ నలుగురు ఈ వీడియోను అప్‌లోడ్ చేసినట్టు గుర్తించారు.. అయితే అసలు కుట్రదారుడు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.. ఇక సినిమాల విషయానికొస్తే.. బాలీవుడ్ యానిమల్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఆ సినిమా భారీ విజయాన్ని అందుకుంది.. ఇక ప్రస్తుతం తెలుగు, తమిళంలో బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో బిజీగా ఉంది. అటు లతో బిజీగా ఉంటూనే.. ఇటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది రష్మిక. ప్రస్తుతం రష్మిక పుష్ప 2, ది గర్ల్ ఫ్రెండ్ ల్లో నటిస్తుంది..

Edited,printed,published and Owned by sredharKancham publication.D no.9/20a,main road.yadiki.515408, anantapuram.dist,RNI.Regn.no.Tel tel/2012/40975Email.maroudayamap@gmail.com